క్లుప్తంగా

వర్షం కోసం శివాభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం బలగ మెట్టు వద్ద ఉమాసహిత ఉత్తరేశ్వస్వామి ఆలయంలో వర్షం కోసం విశేష పూజలు, అభిషేకాలు సోమవారం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ, అర్చకులు, శివ యూత్ ఆధ్వర్యంలో వెయ్యి కలశాలతో నీళ్లు, పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకాలు చేశారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడుగా తేజేశ్వరరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడుగా లోపింటి తేజేశ్వరరావు ఎన్నికైనట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ తెలిపారు. శ్రీకాకుళం విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు నూతన అధ్యక్షున్ని సోమవారం ఎన్నుకున్నారు.

రిమ్స్ అన్నపూర్ణ పథకానికి రూ. లక్ష విరాళం

శ్రీకాకుళం కల్చరల్: రిమ్స్‌లో సత్యసాయి అన్నపూర్ణ నిత్య అన్నదాన పథకానికి రూ. ఒక లక్ష విరాళాన్ని బలగ మూడో వార్డుకు చెందిన స్వర్గీయ సాధు రామారావు జ్ఞాపకార్థం వారి సతీమణి రాములమ్మ ప్రకటించారు. ఈ మొత్తాన్ని అల్లుడు మూర్తి ద్వారా సంఘం అధ్యక్షుడు జి.రమణబాబుకు అందజేశారు.

నేడు పొన్నాంలో 'జగనన్న సురక్ష'

శ్రీకాకుళం రూరల్: పొన్నాంలో మంగళవారం సాయంత్రం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ రామకృష్ణ తెలిపారు. ముఖ్యఅతిథిగా మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరు కానున్నారు.

రామచంద్రాపురం, శాలిహుండంలో ..

గార:రామచంద్రాపురం, శాలిహుండం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో సంజీవ రమణయ్య తెలిపారు. ఏర్పాట్లను ఎంపీపీ గొండు రఘురామ్ సోమవారం పరిశీలించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు కార్యక్రమానికి హాజరువుతారన్నారు.

గ్రామాల్లో వైద్య సేవలు

జి.సిగడాం: ఆనందపురం, ఆబోతులపేట గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. జి.సిగడాం వైద్యాధికారి యశ్వంత్ రోగులను పరీక్షించి మందులు అందజేశారు.ఎంఎల్‌హెచ్‌పీ రమాదేవి, 104 వాహన వైద్యులు సురేష్‌కుమార్, హెల్త్‌అసిస్టెంట్లు పేడాడ సత్తైరాజు, భాస్కరరావు, ఏఎన్‌ఎం నాగమణి ఉన్నారు.

విత్తనాల పంపిణీ

జి.సిగడాం: సంతవురిటి రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు రాయితీపై వరి విత్తనాలను సోమవారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బుడారి లక్ష్మణరావు, ఎచ్చెర్ల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సన్యాసిరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు లక్ష్మీనారాయణ, వాసు ఉన్నారు.

భూములను కబ్జా చేస్తే చర్యలు

శ్రీకాకుళం రూరల్: ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని శ్రీకాకుళం మండల తహసీల్దార్ ఎన్.వెంకట్రావు హెచ్చరించారు. బలగ మెట్టు నుంచి ఆదివారంపేట నదీ పరీవాహక ప్రాంతం వెంబడి గల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమిస్తున్నట్టు తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. సోమవారం ఈ భూముల్లో పర్యటించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

పర్యావరణాన్ని కాపాడండి

శ్రీకాకుళం అర్బన్: ప్రతిఒక్కరూ గుడ్డ సంచులు వాడి పర్యావరణాన్ని కాపాడుకోవాలని లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్స్ ఫ్రీ డే సందర్భంగా పొట్టిశ్రీరాములు పెద్దమార్కెట్, పాత బస్టాండ్ పరిసర ప్రాంతంలో గుడ్డ సంచులను సోమవారం పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ జోనల్ అధ్యక్షుడు నటుకుల మోహన్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ అవసరాల కోసం బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా ప్లాస్టిక్ రహిత బ్యాగులను మాత్రమే తీసుకెళ్లాలన్నారు.

వేడుకగా పండుగలు

గార: మండలంలోని పలు గ్రామాల్లో గ్రామదేవత వారాల పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జొన్నలపాడు, రామచంద్రాపురం, అంబటివానిపేట తదితర గ్రామాల్లో ఆవేటి వారాల పేరిట పౌర్ణమి రోజున సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు.

బాబ్జీకి ఎమ్మెల్యే పరామర్శ

ఎచ్చెర్ల క్యాంపస్: ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తిని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఎస్.ఎం.పురంలో సోమవారం పరామర్శించారు. ఎంపీపీ చిరంజీవి, పీఏసీఎస్ అధ్యక్షుడు నారాయణరావు ఉన్నారు.

తపాలా ఉద్యోగుల ధర్నా

శ్రీకాకుళం అర్బన్: దేశ వ్యాప్తంగా నగరాలు విస్తరిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం పోస్టుమేన్ పోస్టులను తగ్గించి ఐపీపీబీ, బిజినెస్ టార్గెట్ల పేరుతో తపాలా ఉద్యోగులను వేధించడం దారుణమని సంఘనాయకులు అన్నారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్-ఎంటీఎస్ కేంద్ర సంఘం పిలుపు మేరకు సోమవారం దేశవ్యాప్తం ఆందోళనలో భాగంగా శ్రీకాకుళంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సంఘ డివిజన్ కార్యదర్శి ఎల్.బాబూరావు , డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం కల్చరల్: ప్రసంగిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



జి.సిగడాం: బాబాకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



శ్రీకాకుళం కల్చరల్: సాయి దర్బార్‌లో బాబాకు స్వర్ణకిరీటధారణ

ఆధ్యాత్మిక శోభ

- భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి పూజలు
- కిటకిటలాడిన షిర్డీసాయి ఆలయాలు
- గ్రామాల్లో అన్నప్రసాదం వితరణ

శ్రీకాకుళం కల్చరల్: గురుపౌర్ణమి సందర్భంగా పల్లెలు..పట్టణాల్లో ఆధ్యాత్మికశోభ నెలకుంది. సాయినామమంతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. సోమవారం వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానంగా షిర్డీసాయి ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీలు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. శ్రీకాకుళం నగరంలోని కలెక్టర్ కార్యాలయం రోడ్డులో ఉన్న సాయిగిరిపై ఉన్న షిర్డీసాయినాథునికి గురుపౌర్ణమ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. మహా అన్నదాన కార్యక్రమం జరిగింది.

➵ దమ్మల వీధిలో సాయిబాబా మందిరంలో పూజలు జరిగాయి. ఈ సందర్భంగా వీధి ప్రెసిడెంట్ మైలపిల్లి నరసింహమూర్తి చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఈశ్వరరావు, షణ్ముఖరావు, రాజు, లక్ష్మణరావు, ముత్యాలరావు పాల్గన్నారు.

➵ బంగారు కిరీటం అలంకరణ

బొందిలీపురం సాయి దార్బార్‌లో వేంచేసిన షిర్డీ సాయినాథునికి పౌర్ణమ సందర్భంగా బాబాకు స్వర్ణ కిరీటంతో అలంకరించారు. అర్చకుడు సంతోష్ బ్రహ్మ ఆధ్వర్యంలో స్వామికి అభిషేకాల అనంతరం పుష్పాలంకరణ, నూతన వస్త్రాల అలంకరణ జరిగింది. అనంతరం రొట్టెల పండుగలో భాగంగా భక్తులు తెచ్చిన రొట్టెలను బాబాకు నైవేద్యం చేసి అన్నప్రసాద వితరణ చేశారు.

లావేరు: లావేరు, అప్పాపురం, కేశవరాయునిపాలెం, లింగాలవలస, గుమడాం, ఆదపాక, బెజ్జిపురం, పాతకుంకాం, మురపాక, వెంకటాపురం, బుడుమూరు గ్రామాల్లోని షిర్డీసాయిబాబా ఆలయాల్లో బాబాకు పంచామృతాలతో పాలభిషేకాలు, సామూహిక సాయివ్రతాలు, కుంకుమ, హోమం పూజలు జరిగాయి. నగర సంకీర్తన, పావడి ఉత్సవం , శేషహారతి వంటి పూజలు నిర్వహించారు. బాబా నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. లావేరు, లావేటిపాలెం గ్రామాలకు చెందిన పలువురు గురుపౌర్ణమి సందర్భంగా సాయిమాలలు ధరించి దీక్షలు చేపట్టారు. లావేరు, కేశవరాయునిపాలెం, అప్పాపురం గ్రామాల్లో బాబా ఆలయాలు వద్ద అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. అర్చకులు నేతేటి బాలకృష్ణశర్మ, ఉమ్మడాల నాగేంద్రబాబు, గంధం చంద్రశేఖర్, మురపాక శర్మలు భక్తులతో పూజలు చేయించారు.

జి.సిగడాం: ఆనందపురంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాయినామం ఘోషతో గ్రామంతా హోరెత్తింది. సత్యవ్రతాలు, హోమాల్లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజ్య గురువులు అమ్ముల సాంబశివరావు ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త మక్క వెంకటసాయి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బూరాడ వెంకటరమణ, నాయకులు పేడాడ శ్రీరామమూర్తి, చిత్తిరి మోహన్, బుడారి లక్ష్మణరావు, వడిశ మహేశ్వరావు, పిల్లల శివ కూమార్, వైస్ ఎంపీపీలు మీసాల సాద్వీమణి తదితులు పూజల్లో పాల్గొన్నారు. పెంట, జాడ, దేవరవలస, గెడ్డకంచరాం, ఎందువ, చంద్రయ్యపేట గ్రామాల్లోన్ని ఆలయాల్లో కూడా పూజలు జరిగాయి.

గార: మండలంలోని పలు గ్రామాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. బూరవెల్లి షిర్డీ సాయిబాబా దేవస్థానంలో క్షీరాభిషేక సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీగణపతి హోమం చేశారు. పురోహితులు ఆరవెల్లి సీతారామస్వామి, సత్యన్నారాయణస్వామి, శరత్‌బాబు, రమేష్‌స్వామి, ఆనంద్‌కాశ్యప్ ఆధ్వర్యంలో హోమం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పొంగిపేట, కొయ్యానపేట, బలరాంపురం, జొన్నలపాడు గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అలాగే పోర్టు కళింగపట్నం (కె.మత్స్యలేశం)లోని బుద్ధా పాఠశాలలో గురుపౌర్ణమి వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సర్పంచ్ బి.లలిత పాల్గొని గురువుల విశిష్టతను తెలియజేశారు. చైర్మన్ బి.ఎర్రన్న పాల్గొన్నారు.

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని ఏపీహెచ్‌బీ కాలనీలోని షిర్డీసాయి ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో గురుపూర్ణిమ పూజలు జరిగాయి. అలాగే నక్క వీధిలోని ఉమాజఠలేశ్వరస్వామి దేవాలయంలోని బాబాకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

గురుపూర్ణిమ ఉత్సవంలో మంత్రి ధర్మాన

అరసవల్లిలోని షిర్డీసాయి బాబా తత్త్వ ప్రచార మందిరంవో జరుగుతున్న గురుపూర్ణిమ ఉత్సవంలో మంత్రి ధర్మాన ప్రసదరావు పాల్గొని ప్రసంగించారు. ఆధ్యాత్మిక పరంగా ప్రజలంతా ఉండాలని కోరారు. మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంఘాన్ని అభినందించారు. మాజీ ఎమ్మెల్యే గుండలక్ష్మీదేవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



లావేరు: అప్పాపురంలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు



లావేరులోని బాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: సాయిగిరిలో బాబాకు పూజలు



గార: బుద్ధా పాఠశాలలో వేడుకలు



జి.సిగడాం: ఆనందపురంలో అన్నదానం చేస్తున్న దృశ్యం



గార: బూరవెల్లిలో లక్ష్మీగణపతి హోమం

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం



రణస్థలం: అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- జగనన్న సురక్షలోఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజల వద్దకే గ్రామ సచివాలయం ద్వారా పరిపాలన అందిస్తున్నామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. అర్జునవలస గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ధ్రువీకరణ ప్రతం కావాలన్నాక్షణాల్లో గ్రామ సచివాలయాల ద్వారా అందించే బృహత్తరమైన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. 11 సేవలు సత్వరమే అందించేందుకు గ్రామ సచివాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్ల చెప్పులు అరిగేలా తిరిగినప్పటికీ పనులు జరిగేవికాదని గుర్తుచేశారు. అదే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల ముంగిటకే పథకాలు, ధ్రువీకరణ గుర్తింపు పత్రాలు, భూముల సర్వే ఇలా అన్నీ గ్రామస్థాయిలోనే జరుగుతున్నాయన్నారు. అర్హులెవరూ సంక్షేమం అందకుండా మిగిలిపోకూడదనే కృతనిశ్చయంతో జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఇంటిని వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సందర్శించి సమస్యలు తెలుకుని పరిష్కరిస్తారన్నారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులై దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు, ఇతర ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

కార్యక్రమంలో తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పార్టీ నాయకులు లంకలపల్లి ప్రసాద్, పెదరామినాయుడు, చిల్లా వెంకటరెడ్డి, అర్జునవలస సర్పంచ్ మీసాల లక్ష్మీరామునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు గురాన ప్రసాద్, గ్రామ నాయకులు రామిశెట్టి మహేష్, సిరిపురపు శ్రీరామ్, గిడిజాల క్రిష్ణ, నొపాట్ల భీముడు, ఉత్తరకుమార్, మీసాల తవిటినాయుడు, పప్పల త్రినాథ, కాల సన్యాసిరావు, రాజు, కిట్టమ్మ, రౌతు సత్యం ఉన్నారు.

సురక్ష పాలన

జి.సిగడాం: రాష్ట్రంలో జగనన్న హయాంలో సురక్ష పాలన నడుస్తోందని.. ఇది సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఆనందపురం, వాండ్రంగి గ్రామ సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. అర్హులందరికీ సంక్షేమం చేరువ చేయడమే ధ్యేయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీవో నిశ్చల, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, సర్పంచ్‌లు చిత్తిరి మంజు, సాకేటి నాగరాజు, వడిశ మహేశ్వరావు, ఎంపీటీసీ సభ్యురాలు బూరాడ శ్రీదేవి, వ్యవసాయసలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్లు ఏర్నేన ప్రకాశరావు, మామిడి బలరాం, వైస్ ఎంపీపీలు మీసాల సాద్వీమణి, తోలేటి వెంకటరావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు వాన ప్రమీల, నాయకులు చిత్తిరి మోహన్, నాయకులు పేడాడ శ్రీరామమూర్తి, బుడారి లక్ష్మణరావు, పిల్లల శివకుమార్, బత్తల సన్యాసిరావు, గోవిందరావు, శ్రీనివాసరావు, బొల్లా జనార్దనరావు, ధర్మారాజు, పున్నాన అక్కలనాయుడు, బత్తుల వెంకటకృష్ణారావు ఏఈఈలు మహాదాసుల రమేష్, బగాది భాగ్యలక్ష్మి , ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, ఏపీవో చోళ్ల సత్యన్నారాయణ పాల్గొన్నారు.

వివాదంలో విద్యుత్ సిబ్బంది

అరసవల్లి: విద్యుత్ వినియోగదారులు చెక్కుల రూపంలో చెల్లించిన వినియోగ బిల్లులను సక్రమంగా జమ చేయని కారణంగా ముగ్గురు ఈఆర్వో సిబ్బందిపై బదిలీ వేటు పడిన సంగతిని ఇంకా మరిచిపోకముందే.. మరోసారి శ్రీకాకుళం ఈఆర్వో కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న మరో ఇద్దరు ఉద్యోగులు వివాదాల్లోకి ఎక్కారు. శ్రీకాకుళం ఈఆర్వో (రెవెన్యూ) పరిధిలోని ఆమదాలవలస సబ్ ఈఆర్వో కార్యాలయంలో రెండు రోజుల కిందట ఇద్దరు మహిళా ఉద్యోగులు ఘర్షణకు దిగారు. ఈ వ్యవహారంలో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుని ఆమదాలవలస పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఆమదాలవలస పోలీసులు ఈ ఇద్దరు మహిళా ఉద్యోగుల గొడవకు సంబంధించి జిల్లా కేంద్రంలోని ఈఆర్వో కార్యాలయ ఏఏఓ ప్రభాకరరావుకు సమాచారమిచ్చారు. దీంతో స్థానికంగా వీరిద్దరి గొడవ తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై సీనియర్ అక్కౌంట్స్ అధికారి తాతాచార్యుల వద్ద 'సాక్షి' ప్రస్తావించగా.. ఆమదాలవలసలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ల మధ్య గొడవ జరిగిన విషయం తమ దృష్టికి వచ్చిందని, అయితే అక్కడ పోలీసులు దీనిపై చర్యలు తీసుకున్న తర్వాత శాఖాపరమైన చర్యలుంటాయని స్పష్టం చేశారు. ఏఏఓ ప్రభాకరరావు వద్ద ప్రస్తావించగా ఆమదాలవలస పోలీసులు తెలిపిన సమాచారం మేరకు గొడవ జరిగిందని తెలిసిందని, వారి చర్యల అనంతరం తమ చర్యలుంటాయని స్పష్టం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రణస్థలం: ఎర్రవరం సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న ఎర్రవరం, గోసాం, మహంతిపాలెం, ఎస్.జి.ఆర్,పురం, గొర్లెపేట, లంకపేట, చుక్కపేట గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.బయ్యాన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవి ఫీడర్ కండక్టర్ మార్పిడి కారణంగా ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సరఫరా ఉండదని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ట్రాన్స్‌ఫార్మర్ వివాదంపై విచారణ

అరసవల్లి:విద్యుత్ శాఖలో అనవసరమైన చోట 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన విషయమై శాఖాపరమైన విచారణ సోమవారం ప్రారంభమైంది. 'ఇదేం తీరు' శీర్షికతో 'సాక్షి' దినపత్రికలో సోమవారం వచ్చిన కథనంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయం నుంచి ఎనర్జీ ఆడిట్ జనరల్ మేనేజర్, జిల్లా వర్క్స్ ఇన్‌స్పెక్షన్ అధికారి కె.చలపతిరావు నగరంలో పలు ఇంప్రూవ్‌మెంట్ పనులను పరిశీలించారు. వివాదాస్పదమైన లక్ష్మీనగర్ కాలనీలోని 100 కేవీ పబ్లిక్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా పరిశీలించారు. ఏ ప్రాతిపదికన దీన్ని ఏర్పాటు చేశారని స్థానిక డీ-1 ఏఈ కమల్‌హాసన్‌ను అడిగి తెలుసుకున్నారు. తక్కువ ఇళ్లున్న చోట ఇంత సామర్థ్యం అవసరమా అని ప్రశ్నించారు. అనంతరం కాలనీలో ప్రస్తుతానికి నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లల్లో విద్యుత్ లోడ్‌లను పరిశీలించగా..లోడ్ చాలా తక్కువుందని..రాత్రి వేళల్లో కూడా పెద్దగా లోడు పెరిగిపోదని..ఇలాంటి శివారు ప్రాంతాల్లో 100 కేవీ వృథా కాదా అంటూ జీఎం చలపతిరావు ప్రశ్నించారు. ఈయన వెంట ఏడీఈ రాంబాబు, డీ-2 ఏఈ సురేష్‌కుమార్ ఉన్నారు.



లక్ష్మీనగర్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద లోడ్ పరిశీలిస్తున్న జీఎం చలపతిరావు

విజిలెన్స్ అధికారులు సైతం..

అరసవల్లి శివారు కాలనీలో అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసిన అంశంపై విద్యుత్ విజిలెన్స్ అధికారులు కూడా విచారణ చేశారు. డీ-1 ఏఈ కమల్ హాసన్‌ను విజిలెన్స్ కార్యాలయానికి పిలిపించుకుని ట్రాన్స్‌ఫార్మర్ వ్యవహారంపై అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా విజిలెన్స్ సీఐ ఎం.వెంకటనారాయణ మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు ఎస్టిమేషన్లు సరిగ్గా ఉన్నాయని ఏఈ కమల్‌హాసన్ చెబుతున్నారన్నారు. అక్కడ అనుమతి లేకుండా ఫైవ్ వైర్‌తో ఉన్న విద్యుత్ స్తంభాలపై కూడా దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు. నిబంధనల అతిక్రమణపై ప్రత్యక్షంగా విచారించి తుది నివేదికను చీఫ్ విజిలెన్స్ అధికారికి పంపిస్తామన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలో పలు చోట్ల గురుపూర్ణిమను పురస్కరించుకుని గురుపూజోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. అరసవల్లిలోని ఎంసీఏ సంగీత శిక్షణ అకాడమీలో శిష్యులు గురువు ఎం.నాగేశ్వరరావును, గుజరాతీపేటలోని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేదుల శంకరశాస్త్రి దంపతులను సన్మానించారు. కత్తెరవీధి రాజరాజేశ్వరీ సంగీత పీఠంలో గురువైన సుసరాపు లక్ష్మి గణపతి శర్మ దంపతులను శిష్యులు సత్కరించారు.

శ్రీకాకుళం కల్చరల్: అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి వెలుగును ప్రసాదించేది గురువని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఎవోఎల్ సెంటర్ జిల్లా ప్రతినిధి డాక్టర్ కింజరాపు అమ్మన్నాయుడు అన్నారు. సెంటర్‌లో గురుపూర్ణిమ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం జరిగింది. టీచర్లు దేసూళ సురేంద్ర, గొండు శంకర్, ఎస్.కల్పన, డీడీసీ సభ్యుడు బి.వి.రవికుమార్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: జ్ఞానాన్ని ప్రసాదించే శక్తి ఒక్క గురువుకు మాత్రమే ఉందని శ్రీకాకుళం జిల్లా ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు రత్నాల వెంకట వరప్రసాద్ అన్నారు. స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గేదెల ఇందిరాప్రసాద్‌ను, ఉత్తమ వాకర్స్‌గా ఎంపికైన బొడ్డేపల్లి ప్రసాదరావు, జి.లక్ష్మి, గోలీ ఉమామహేశ్వరరావు, బి.దేవీప్రసాద్, పట్నాన రామారావు, రమ్యకృష్ణలను ఇందిరాప్రసాద్ చేతుల మీదుగా సత్కరించారు.



శ్రీకాకుళం కల్చరల్: రవిశంకర్ గురుజీకి పూజలు చేస్తున్న దృశ్యం

పేదరిక నిర్మూలనే లక్ష్యం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎస్.ఎం.పురంలో సోమవారం ఉదయం, సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. రేషన్ కార్డు వారీగా చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లు అందజేశారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. 60 శాతం రాయితీపై ఫీష్ ఆంధ్ర వాహనాన్ని డి.మత్స్యలేశం గ్రామానికి చెందిన చింతపల్లి రాజుకు ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు కేవీవీ సత్యనారాయణ, నక్క కృష్ణమూర్తి, సర్పంచ్ కోన సూర్యారావు, ఎంపీటీసీ సభ్యులు కింతలి ఈశ్వరరావు, ఈశ్వరమ్మ, నాయకులు మూగి శ్రీరాములు, మురళీధర్‌బాబా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, పీఆర్ ఏఈ సూర్యచంద్ర, ఎలక్ట్రికల్ ఏఈ హరికృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శోభాదేవి పాల్గొన్నారు.



ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రాజగోపాలరావు చరిత్రలో నిలిచిపోయే వ్యక్తి

- స్పీకర్ తమ్మినేని సీతారాం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజల మనిషి బొడ్డేపల్లి రాజగోపాలరావు చరిత్రలో నిలిచిపోతారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. కుశాలపురం బైపాస్ కూడలిలో స్థానిక హోటల్ యజమాని పేడాడ నాగరాజు ఏర్పాటు చేసిన మాజీ ఎంపీ.. స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహాన్ని సోవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నాటి నాయకులు గ్రామాల్లో పేదరిక నిర్మూలనకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. సాగు, తాగునీటి కల్పన, విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చేవారన్నారు. అవినీతికి ఆస్కారం లేని పాలనను ప్రజలకు అందించారన్నారు. అందుకే ప్రజలో హృదయాల్లో నిలిచి పోయారన్నారు.. వదేళ్లు పూర్తయినా ప్రజల హృదయాల్లో రాజగోపాలరావు నిలిచి పోయారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్‌పిరియా విజయ, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, ఎచ్చెర్ల జెడ్పీటీసీ సభ్యురాలు, మహిళా ఆర్థిక సహకార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు బల్లాడ హేమమాలినీరెడ్డి, ఎంపీపీ మొదలవలస చిరంజీవి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎస్ఎం పురం పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పలు పార్టీల నాయకులు పైడి వేణుగోపాలం, పైడి త్రిమూర్తి, బల్లాడ జనార్దనరెడ్డి పాల్గొన్నారు.



రాజగోపాలరావు విగ్రహావిష్కరణలో స్పీకర్ తమ్మినేని తదితరులు